షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక




సంపుటి : 1  సంచిక : 240  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  బుధవారం 18 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 3/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  Wednesday 31 july 2024  PAGES : 8 PRICE : 3/-

## తెలంగాణ అంటేనే
# త్యాగం, బలిదానం



- 'ఫామ్ హౌస్ సీఎంను కాదు'
- రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని
- ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు
- ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు.
- ప్రజాస్వామ్య ప్రస్థానానికి నాంది పలికారు
- ఇది తెలంగాణ ప్రజల విజయం.

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని..' అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు. '4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన - మిగతా3లో



## వంట నూనె ధరలు పెంచవద్దు

- అప్పటి వరకు సరిపడా నిల్వలు ఉన్నాయి...
- దిగుమతి సుంకాన్ని అదనుగా తీసుకొని ధరలు పెంచవద్దని సూచన
- మరో 50 రోజుల స్టాక్ ఉందని వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం
- రైతుల ప్రయోజనం కోసం సుంకాన్ని పెంచిన కేంద్రం



## మన్నె గూడెంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి సెప్టెంబరు 18** విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ పూజా కార్యక్రమాలను మన్నె గూడెం గ్రామ విశ్వకర్మ సంఘ భవనంలో సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రపంచ సృష్టికర్త అయిన విశ్వకర్మ భగవానుడు ప్రపంచానికి పనిముట్లు అందించి మానవుడి జననం నుంచి తనువు చాలించేతవరకు మానవ మనుగడకు అవసరమైన అన్ని వస్తువులను సృష్టించిన మహోన్నత దైవమని అలాంటి విశ్వకర్మ భగవానుడి యొక్క జయంతి యావత్ మానవాళికి పండుగ రోజుని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సభ్యులు తోగిటి వెంకటేష్ ప్రకాష్ కారో బార్ సత్యం పెడిమల్ల గంగాధర్ ప్రభాకర్ మురళి పడకంటి సత్యం శంభోజి మహేందర్ మధు మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## సన్నాలకు
# ఫుల్ గిరాకీ

- రాష్ట్రంలో సన్నరకం వరిధాన్యానికి డిమాండ్
- వరి సాగు రైతుల పాలిట సిరులు కురిపించబోతోంది
- వ్యాపారులు వరికోతలకు ముందుగానే రైతులకు కొంతమొత్తం నగదు అ డ్వాన్సుగా చెల్లించి తామే ధాన్యం కొనుగోలు చేస్తామని ఒ ప్పందాలు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయరంగం పట్ల తీసుకున్న సానుకూల నిర్ణయాలు రైతులకు పెద్ద ఎత్తున లబ్ధి



హైదరాబాద్

వ్యవసాయ ఈసారి వరి సాగు రైతుల పాలిట సిరులు కురిపించబోతోంది.. రాష్ట్రంలో సన్నరకం వరిధాన్యానికి డిమాండ్ పెరుగుతూ వస్తోంది. వ్యాపారులు వరికోతలకు ముందుగానే రైతులకు కొంతమొత్తం నగదు అ డ్వాన్సుగా చెల్లించి తామే ధాన్యం కొనుగోలు చేస్తామని ఒ ప్పందాలు కుదుర్చుకుంటున్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయరంగం పట్ల తీసుకున్న సానుకూల - మిగతా3లో



## భారత్ నిజాయతీ ఆకట్టుకుంది

- బిల్‌గేట్స్ ప్రశంసలు
- పోషకాహార లోపం సమస్య పరిష్కారంలో మెచ్చుకోలు
- భారత్‌కు 'ఏ' రేటింగ్ ఇచ్చిన మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు
- విద్య విషయంలో బహుశా 'బీ' రేటింగ్ ఇవ్వొచ్చని వ్యాఖ్య

## అబద్ధాల పునాదులపై ఏర్పడిందే
# కాంగ్రెస్ సర్కారు



- సీఎం రేవంత్ తొండి వాదనలపై హరీశ్‌రావు ఆగ్రహం
- 16వ ఆర్థిక సంఘం ముందు మళ్లీ అవే అబద్దాలను వల్లెవేయడం సిగ్గు చేటు
- రాష్ట్ర ప్రతిష్టను, పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గం
- రాష్ట్రం దివాళా తీసిందని, ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు స్వయంగా సీఎం పదే పదే మాట్లాడటం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయడమే

హైదరాబాద్

అబ్దాల పునాదులపై ఏర్పడిందే కాంగ్రెస్ సర్కారు అని.. రాష్ట్రం అప్పుల పాలైందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 16వ ఆర్థిక సంఘం ముందు మళ్లీ అవే అబద్దాలను వల్లెవేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రతిష్టను, పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. మెదక్‌లో ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం దివాళా తీసిందని, ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు స్వయంగా సీఎం పదే పదే మాట్లాడటం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయడమేనన్నారు. ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రూ.6.85 లక్షల కోట్ల అప్పుందనే తప్పుడు ప్రచారాన్ని ఇంకెన్నిసార్లు, ఇంకెన్ని రోజులు చేస్తారు రేవంత్ రెడ్డి..? అంటూ నిలదీశారు. పబ్లిక్ మీటింగ్‌లు, ప్రచార సభల్లో.. 16వ ఆర్థిక సంఘం ముందు, చివరికి ప్రజాపాలన దినోత్సవం వేదికగా కూడా అదే తొండి వాదన వినిపించడంతో రాష్ట్రానికి వచ్చే ప్రయోజనం ఏముంది? అని నిలదీశారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే రాష్ట్ర అప్పుల విషయంలో మీరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొడుతూ వాస్తవాలు వెల్లడించానని గుర్తు చేశారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమాల కొరకు నెట్‌గా చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమే అని అసెంబ్లీ వేదికగా ఆన్ రికార్డ్ వివరించానన్నారు.

రాష్ట్రానికి శాపం పెట్టడం ఎంత వరకు సమంజసం

తెచ్చిన అప్పులను మూలధనంగా మార్చి, ఎన్ని ఆస్తులు సృష్టించామో.. ఎంత సంపద సృష్టించామో లెక్కలతో సహా చెప్పానన్నారు. అయినా రూ.6.85లక్షల కోట్ల అప్పు అంటూ.. దివాళా తీసింది అంటూ.. రాష్ట్రానికి శాపం పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా - మిగతా3లో

# ఆలేరులో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 17:** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతో పాటు ఇందిరా కాంగ్రెస్ భవనం లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఎ ఎజాస్ మదర్ డైరీ చైర్మన్ గూడపాటి మధుసూదన్ రెడ్డి టీపిసిసి సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి కొంద్రాజు వెంకటేశ్వర రాజు నీలం పద్మ గంధమల్ల అశోక్ నీలం వెంకటస్వామి ఆరే ప్రశాంత్ ఎమ్ ఎస్ విజయకుమార్ శ్రీనివాస్ రెడ్డి ఎగ్గిడి యాదగిరి సముద్రాల సత్యం చిలుకు కిష్టయ్య కానుగు బాలరాజు గౌడ్ చీర శ్రీశైలం భరత్ గౌడ్ కుళ్ళ నరసింహులు వల్లేపు ఉప్పలయ్య మల్లెల శ్రీకాంత్ కుళ్ళ సిద్ధులు అంగిడి ఆంజనేయులు జట్ట సిద్ధులు బీజని భాస్కర్ కర్రే అజయ్ బర్రె రమేష్ ఉట్కూరి సురేష్ ప్రకాశ్ రెడ్డి సుంకరి విక్రమ్ బీస కిరణ్ కాసుల భాస్కర్ మెరుగు శ్రీధర్ దశరథ తుంగ కుమార్ చిక్క శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టులతోనే భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తికి మోక్షం

...సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబర్ 17:** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పోరాట యోధులు అమరులైన వీరులకు సాయుధ పోరాటాల వారోత్సవాల్లో భాగంగా ఏసీరెడ్డి నరసింహారెడ్డి బొమ్మకంటి లక్ష్మీ నరసయ్య గ్యార బాలయ్య ఎంటిక రాములు కొండం నర్సిరెడ్డి గ్యార సిద్దయ్య దూసరి సత్తయ్య స్థూపాలకు పూల మాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఆలేరు మండలంలోని గుండ్లగూడెం పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాల్లో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అధ్యక్షతన మంగళవారం జరిగిన పలు సభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహాంగీర్ మాట్లాడుతూ కమ్యూనిస్టులతోనే భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తికి మోక్షం లభించిందన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో ఆలేరు ప్రాంతం కీలక భూమిక పోషించిందని కొనియాడారు. వేలాది ఎకరాల భూములను పంచి జాగిర్దార్ జమీందార్ భూస్వాముల దోపిడిని అరికట్టిన చరిత్ర కమ్యూనిస్టులదని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భట్టుపల్లి అనురాధ మంగ



నర్సింహులు మాటురి బాలరాజు దాసరి పాండు జిల్లాకమిటీ సభ్యులు ఇక్బాలు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ సూదగాని సత్య రాజయ్య గడ్డం వెంకటేష్ జూకంటి పౌల్ నల్లమాస తులసయ్య మాజీ సింగిల్ విండో చైర్మన్ చంద్ర శేఖర్ పిక్కగణేష్ మండల సీఐటీయూ కన్వీనర్ మొరిగాడి రమేష్ మిట్ట శంకరయ్య చౌడబోయిన యాదగిరి నర్సయ్య గణగని మల్లేష్ పారుపల్లి సత్తయ్య సుధాకర్ మహేందర్ శ్రీరాములు చెన్న రాజేష్ విప్లవ్ కుమార్ అశోక్ అంజయ్య ఉపేంద్ర మల్లమ్మ పోచమ్మ లక్ష్మి ఎల్లమ్మ ఉప్పలమ్మ బండ శ్రీనివాస్ ఎల్లయ్య మల్లయ్య యాదగిరి రమేష్ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల లో ఘనంగా వినాయక నిమజ్జన మహోత్సవం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 17:** జగిత్యాల జిల్లా కోరుట్ల లో జరిగిన వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది గత తొమ్మిది రోజులుగా ఘనంగా పూజలు అందుకున్న వినాయక మూర్తులు చివరి రోజున పోలీస్ స్టేషన్ కు సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో బారులు తీరాయి ఇట్టి కార్యక్రమంలో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి భక్తి శ్రద్ధలతో అంబరాన్నంటిన సంబరాలతో బారులు తీరిన వినాయక మూర్తులను వీక్షించడానికి రెండు కళ్ళు సరిపోవటం లేదంటూ సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాధులు





సాంస్కృతిక కార్యక్రమాల్లో డప్పు చప్పుళ్లతో ఊరేగింపు

వివిధ రూపాలలో కొలువుదీరిన గణనాథులకు

ఆడంబరంగా నిర్వహించిన శోభాయాత్ర

ఉత్సాహంగా నృత్యాలు చేసిన మహిళలు చిన్నారులు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 17:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 9 రోజులు తిరొక్క సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ గ్రామాన గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగగా సోమవారం సాంప్రదాయ బద్ధంగా శోభాయాత్ర తో గంగమ్మ ఒడికి గణనాథులు చేరాయి. జగిత్యాల జిల్లా మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండలాల్లోని గ్రామాలలో మెట్ పల్లి పట్టణంలో దాదాపు 250 పైగా గణపతులను యువజన సంఘాలు కుల సంఘాలు చిన్నారులు ఎర్పాటు చేయగా గణేష్ మండప నిర్వాహకులు వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను ప్రత్యేక వాహనాల ద్వారా చక్కటి అలంకరణలు చేసి సాంప్రదాయ వస్త్రాలను ధరించి భజన పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు మహిళలు చిన్నారుల కోలాట నృత్యాల మధ్య శోభ యాత్ర నిర్వహించి సమీపంలోని చెరువులు కుంటల తో పాటు అందుబాటులో ఉన్న గోదావరి నది తీరాలలో పట్టణ వట్టి వాగు లో గణనాధులను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెట్ పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు సిఐ నిరంజన్ రెడ్డి ఎస్ఐ లు చిరంజీవి కిరణ్ కుమార్ అనిల్ కుమార్ పోలీసులు మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ అన్ని శాఖల అధికారులు సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టి ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పట్టణ గ్రామాల యువజన సంఘాలు గ్రామస్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సూపర్.. సీఎంకు బిజెపి టైగర్ రాజా సింగ్ థాంక్స్

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబర్ 17:** గణేశ్ నిమజ్జనం కోసం ప్రభుత్వ ఏర్పాట్లపై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం బాలాపూర్ గణేశ్ నిమజ్జనం శోభాయాత్ర లో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా ఓ మీడియా చానల్ తో మాట్లాడుతూ.. ఈ సారి ప్రభుత్వంలోని వ్యవస్థలు చాలా బాగా పని చేశాయన్నారు. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ పనితీరు బాగుందన్నారు. ఉత్సవాల ఏర్పాట్ల నుంచి నిమజ్జనం వరకు అన్నింటినీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా రాజా సింగ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఈసారి సీఎం రేవంత్ రెడ్డి ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం సంతోషకరం అన్నారు. అలాగే ఖైరతాబాద్ గణేశ్ మండపాన్ని సైతం సీఎం దర్శించారని గుర్తు చేశారు. ఎండ కారణంగానే నిమజ్జనాలు కొంత ఆలస్యం జరుగుతున్నాయని అన్ని ఏర్పాట్లు వ్యవస్థలు బాగున్నాయని గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే టైగర్ రాజా సింగ్ అన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 17:** అడ్డ గూడూరు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసారు. అదేవిధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రవీణ్ తో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ వెంకటేశ్వర్ రావు గారు మండల ఉపాధ్యక్షుడు మారడు కుమారస్వామి జిల్లా సీనియర్ నాయకులు లింగాల శ్యాంసుందర్ రెడ్డి సోమిరెడ్డి నర్సిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు కొత్తజు నవీన్ కుమార్ లింగాల నరసింహ గౌడ్ మండల కార్యదర్శి దేశ బోయిన నాగరాజు కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు బీరుమల్లు రాజంపేట అధ్యక్షులు ఈశ్వర్ గౌడ్ అడ్డగూడూరు బూత్ అధ్యక్షులు కృష్ణారెడ్డి కూరాకుల యాదగిరి మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన మండల అధికారులు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 17:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అడ్డ గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో పి. శంకరయ్య తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ శేషగిరిరావు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ ఆర్ఐ ఉపేందర్ పి. దేవేందర్ రావు ఎంపీవో ప్రేమలత ఏపీఓ రవీందర్ సీనియర్ అసిస్టెంట్ ఎం ఎల్లయ్య జూనియర్ అసిస్టెంట్ ఏ. స్వామి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్ల యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబర్ 17:** సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ సమక్షంలో ఆలేరు ఆటో డ్రైవర్లు యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా నమిలే స్వామి కార్యదర్శిగా వరదాస్ రాజు సహాయ కార్యదర్శిగా దండు నరసింహులు కమిటీ సభ్యులుగా రవి చంద్రయ్య తదితరులను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చౌడబోయిన పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 17:** తెలంగాణలో అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని ప్రజలకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం మెట్ పల్లి పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మున్సిపల్ చైర్మన్ రాణవేణి సుజాత సత్యనారాయణ పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలభిషేకాలు చేయాలనీ పార్టీ ఆదేశాల మేరకు పాలాభిషేకం చేశామని అలాగే పోరాడి తెచ్చిన తెలంగాణను కాంగ్రెస్ పార్టీ అవమాన పరుస్తుందని దీనిని తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానా వేణి సుజాత సత్యనారాయణ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ ఫోటోలకు పాలాభిషేకం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 17:** మెట్ పల్లి పట్టణ శాస్త్రి చౌరస్తా వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గల్ఫ్ బోర్డు ఎన్నారై పాలసీ తీసుకువచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉమ్మడి జిల్లా మంత్రులు జిల్లా విప్పు ఎమ్మెల్యేల చిత్ర పటాలకు జువ్వాడి నర్సింగరావు కృష్ణారావు ల ఫ్లెక్సీ ఫోటోలకు పాలాభిషేకం చేశారు.

## ఘనంగా శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 17:** మెట్ పల్లి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో మంగళవారం శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి పురస్కరించుకుని ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి సిల్వర్ మార్కెట్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీధర్ సెక్రెటరీ దురిశెట్టి నటరాజ్ రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి బెజ్జారపు మురళి ఏలేశ్వరం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో పతాక ఆవిష్కరణ కార్యక్రమం

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 17:** మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ చైర్ పర్సన్ రాణ వేణి సుజాత సత్యనారాయణ పతాక ఆవిష్కరణ చేశారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు మేనేజర్ వెంకటలక్ష్మి ఆర్వో అక్షయ్ ఇంచార్జి సానిటరీ ఇన్ స్పెక్టర్ రత్నాకర్ ముజీబ్ కౌన్సిలర్ మొరపు గంగాధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 17:** తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని



ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ అడ్డ గూడూరు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేసిన అడ్డ గూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఎంపిపి దర్శనాల అంజయ్య ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్ మాజీ ఎంపిటీసి పూల పెల్లి జనార్ధన్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్ష కార్యదర్శులు నాగుల పెల్లి దేవగిరి గజ్జెల్లి రవి బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు బిఆర్ ఎస్వీ తుంగతుర్తి ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు గూడెపు నరేష్ బిఆర్ఎస్ మండల నాయకులు తాళ్ళపెల్లి క్రిష్ణ గూడెపు పరమేష్ వెంపర్ల నర్సిరెడ్డి చుక్క బాబు,పిల్లి గంగయ్య బాలెంల రామక్రిష్ణ,బాలెంల మల్లయ్య,మందుల కిరణ్ పెండల పరుశురాములు బాలెంల పరుశు రాములు ,బాలెంల రాజు,బాలెంల సోమయ్య,నిర్మాల వెంకటేష్, ఇరుగు లక్ష్మయ్య,నర్సయ్య, పయ్యావుల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు ఎర్ర జెండా పార్టీయే

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడింది కమ్యూనిస్టులే

దొర ఏందిరో దొర పీకుడెందిరో అంటూ పిలుపునిచ్చింది కమ్యూనిస్టులే

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 17:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం మానాయికుంట గ్రామంలో తెలంగాణ సాయుధ రహితంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం మట్టి



మనుషులు మర ఫిరంగులై సామాన్యులు సమర శంఖం ఊది బాంచన్ నీ కాల్మొక్త అన్న చేతులు బందూకు లు పట్టి తిరుగుబాటు చేసి దొర ఏందీరో వాడి పీకుడేందిరో అంటూ దొరల గోసీలు ఊడగొట్టి తరిమికొట్టి,వాళ్ళ గడీలను బద్దలు కొట్టి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసిన సాయుధ పోరాట ,అమరవీరులకు జోహార్లు అర్పించిన ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి పాలనలో వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా దొరలకు జాగీర్దారులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన కామ్రేడ్ రావి నారాయణరెడ్డి, మాగ్దుమ్ మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, స్ఫూర్తితో సాయుధ పోరాటంలో పాల్గొన్న అనేక మంది కమ్యూనిస్టు నాయకులు చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య ఆరుట్ల కమలాదేవి వంటి వారి పోరాటాల ఫలితంగా నే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం జరిగిందన్నారు కానీ ఇప్పుడున్న ప్రభుత్వాలు నాటి సాయుధ పోరాటాన్ని వక్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు

కేవలం ముస్లిం,హిందూ మతానికి సంబంధించిన పోరాటాలు గా చిత్రీకరిస్తున్నారని అన్నారు నాటి సాయుధ పోరాటంలో అనేక మంది ముస్లిం నాయకులు పాల్గొన్నారని ఖాసిం రజ్వి కి ఆశ్రయమిచ్చిన విస్నూర్ రామచంద్రా రెడ్డి ది హిందూ మతం అని గుర్తుచేశారు సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటియుసి ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎడ్ల వెంకటయ్య బోడ చంద్రయ్య కడారి మారయ్య శ్రీనివాస్ డి లింగయ్య బన్నీ శివ తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి





– మాజీ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 17 :** లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రేకుర్తి కంటి దవాఖాన మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత ఆలయ ఆవరణలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ను ప్రారంభించిన ఆయన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల సమిష్టి సహకారంతో రానున్న రోజుల్లో మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలను గ్రామాల్లో విస్తృతంగా అందజేస్తామని తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 47 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి 31 మంది రోగులకు కంటి శస్త్ర చికిత్స నిమిత్తం ప్రత్యేక బస్సులో రేకుర్తి దవాఖాన కు పంపించినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో వైద్యులు ప్రభాకర్ మాజీ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్ కనుక సంజీవ్ మాజీ కార్యదర్శి తోట రాజరెడ్డి పిఆర్వో ముత్యాల రమేష్ ఆర్ఎంపీ వైద్యులు మండ స్వామి కొంపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి కొరకు విశ్వకర్మ యజ్ఞం మహోత్సవ నిర్వహణ

– మేడ్చల్ జిల్లా విశ్వకర్మ సంఘం అధ్యక్షులు దేవరకొండ వీరా చారి

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 18:** విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ పూజా కార్యక్రమం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విశ్వకర్మ మందిరంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ వీరా చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ సృష్టికర్త అయినటువంటి విశ్వకర్మ భగవానుడు ప్రపంచానికి పనిముట్లు అందించి మానవుడి జననం నుంచి తనువు చాలించేతవరకు మానవ మనుగడకు అవసరమైన అన్ని వస్తువులను సృష్టించిన మహోన్నత దైవమని అలాంటి విశ్వకర్మ భగవానుడి యొక్క జయంతి యావత్ మానవాళికి పండుగ రోజుని ఆయన పేర్కొన్నారు. బోడుప్పల్ లో విశ్వకర్మ మందిర నిర్మాణం కోసం తన పూర్తి మద్దతు ను తెలియపరచి త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ పెద్దలతో అభివృద్ధి పనులను ప్రారంభం చేసేందుకు కృషిచేస్తామని టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్



నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యుడు తోటకూర వజ్రేష్ యాదవ్ వెల్లడించినట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ విశ్వకర్మ సంఘం తరపున ఉప్పల్ భగాయత్ లో నిర్వహించిన విశ్వకర్మ భగవానుడి పూజ కార్యక్రమాలతో పాటు మేడిపల్లి కీసర మండలాల్లోని వివిధ విశ్వకర్మ భగవానుడి యజ్ఞ మహోత్సవాలలో పాల్గొనడం జరిగిందని, సెప్టెంబర్ 22వ తేదీన ఉప్పల్ భగాయత్ వేదికగా విశ్వకర్మ భగవానుడి యజ్ఞ మహోత్సవ కార్యక్రమం జరగనుందని



ఆ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని భగవానుడి కృపకు పాత్రులు కాగలరని ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి కిషన్ చారి ఉపాధ్యక్షులు పారిపల్లి నాగభూషణాచారి వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటోజు భిక్షమాచారి కోశాధికారి కాసోజు నర్సింహా చారి సలహాదారులు అంజనా చారి ప్రభాకర్ చారి పోలోజు యాదగిరి చారి దేవరకొండ వెంకటాచారి పారిపల్లి అనిల్ చారి నరేందర్ చారి వెంకటేశం చారి రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ తల్లిని అవమానించిన బిఆర్ ఎస్ పార్టీ

దేశానికి సాంకేతిక పరిజ్ఞానం, టెలీ కమ్యూనికేషన్స్ అందించిన ఘనత రాజీవ్ గాంధీ ది

మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 17:** గడిచిన పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని మండిపడ్డారు ఈ సందర్భంగా చిన్న కోడూరు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ అధికారం లో ఉన్నప్పుడు అడ్డగోలుగా అప్పులు చేసి ప్రాజెక్టు ల పేరు తో అవినీతి అక్రమాలకు పాల్పడి ఫామ్ హౌస్ లు దొరలు గడీ లు నిర్మించుకొని ఒక నయా నిజాం లాగా ప్రవర్తించారు తప్ప తెలంగాణ కు ఒరగబెట్టింది ఏమి లేదన్నారు అంతే కాకుండా దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ యువత దేశ భవితవ్యాన్ని నిర్దేశించాలన్న లక్ష్యంతో 18 ఏండ్ల కే ఓటు హక్కు కల్పించడంతో పాటు పంచాయితీ లే పల్లెలకు పట్టు కొమ్మలని విశ్వసించి వాటికి నేరుగా నిధులు చేర్చాలన్నా సంకల్పం తో 73,74 వ రాజ్యాంగ సవరణ చేయడం చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం

సాంకేతిక విప్లవం తో దేశాన్ని 21 వ శతాబ్దం లోకి నడిపించడం వంటివీ రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన సంస్కరణలు అని ఈ సందర్భంగా గుర్తు చేసారు అంతే కాకుండా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఘనత గాంధీ కుటుంబానికే దక్కుతుందన్నారు అలాంటిది రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయం ఎదుట పెడితే తొలగిస్తామని కండ కావరంతో మాటలు మాట్లాడుతున్న ఈ అవినీతి బిఆర్ ఎస్ నాయకులు దమ్మెంటే విగ్రహాన్ని టచ్ చేసి చూడాలని సవాల్ విసిరారు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం దాటుతున్నా అధికారం లో ఉన్న బిఆర్ ఎస్ నాయకులు అంతే కాకుండా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేసారు టిఆర్ఎస్ పేరును బిఆర్ఎస్ గా మార్చుకున్నప్పుడే తెలంగాణ తో ఉన్న పేగు బంధం తెగిపోయిందని అన్నారు





ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు సంధబోయిన పరుశురాం యాదవ్ సెక్రటరీ కోరిమి రాజు యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి నాయకులు రాములు లచ్చయ్య కొలను గణేష్ గుడిమల్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు

### రేషన్ కార్డుదారులకు శుభవార్త..

# త్వరలోనే సన్నబియ్యం పంపిణీ!!

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 17:** తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపింది. అటు కొత్త రేషన్ కార్డుల విధి విధానాలపై మరోసారి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. జనవరి నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇవ్వనున్నట్టు వెల్లడించారు. గత ప్రభుత్వం హయాంలో 49,476 రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. ఉప ఎన్నిక ఉన్న నియోజకవర్గాల్లో నే ఆ కార్డులు ఇచ్చిందన్నారు. పేదలకు సన్న బియ్యం అందిస్తామనే హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 30.50 లక్షల రేషన్ కార్డులు ఉన్నట్టు తెలిపారు. వీరికి ఆరు కిలోల ఉచిత బియ్యం అందించనున్నారు. ఈ నెల 21వ తేదీన కేబినెట్ సబ్ కమిటీ మరోసారి సమావేశం కానుంది. ఈ సమావేశంలో తెల్ల రేషన్ కార్డుల మంజూరుకు విధి విధానాలు వెల్లడిస్తామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డులతో హెల్త్ కార్డులు కూడా మంజూరు చేయనున్నట్టు మంత్రులు పేర్కొన్నారు.



## ఘనంగా తెలంగాణ

# విమోచన దినోత్సవ వేడుకలు

**జీడి మల్లేష్ బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు**

**షణ్ముఖ వెలుగు హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 15:** ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రానికి విమోచన లభించిందని జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున జమ్మికుంట పట్టణంలోని బిజెపి కార్యాలయం దగ్గర కార్యకర్తలతో కలిసి మల్లేష్ జాతీయ జెండా ఎగురవేశారు అనంతరం నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి శ్రేణులు కేక్ కట్ చేసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ భారత్ దేశానికి 1947 ఆగస్టు 15 వ తేదిన స్వాతంత్రం వచ్చి దేశం మొత్తం సంబరాలు జరుపుకుంటే తెలంగాణ ప్రాంతం హైదరాబాద్ సంస్థానం ఆనాడు నిజాం నవాబు పరిపాలనలో ఉన్నదని గుర్తు చేశారు. నిజాం రాజు తన ప్రత్యేక సైన్యాన్ని రజాకార్లను ఏర్పాటు చేసుకొని దానికి ఖాసిం రజ్వి అనే ఒక నరరూప రాక్షసుడిని నాయకుడిని చేసి అతని ఆధ్వర్యంలో తెలంగాణలో మహిళ పైన అత్యాచారాలు చేయడం మహిళలను వివస్త్రలను చేసి బతుకమ్మ ఆడించడం దోపిడీలు చేయడం చిన్నా పెద్దా తేడా లేకుండా క్రూరంగా హింసించారని గుర్తు చేశారు. నిజాం దుర్మార్గపు పరిపాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది ఉద్యమించి అమరులు అయ్యారని అన్నాడు. ఆనాడు భారత దేశ హోంశాఖ మంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో నిజాం రాజు ఈ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నారంటే దానికి కారణం సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క కృషి అని అతనిని తెలంగాణ ప్రజలు ఎప్పుడూ స్మరించుకోవాలని మల్లేష్ సూచించారు.

జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం పరిపాల నుండి ఈ ప్రాంత ప్రజలకు



విమోచనం జరిగిన ఈ రోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు జరిపించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఆనాటి టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఏర్పడితే తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరుపుతామని చెప్పి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి అధికారిక ఉత్సవాలు జరపకుండా ఈ ప్రాంత ప్రజలను అవమానపరచారని ఆక్రోశించారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని సెప్టెంబర్ 17 న అధికారికంగా ఉత్సవాలు జరిపించాలని డిమాండ్ చేశాడని కానీ అతను ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ విషయాన్ని విస్మరించడం దురదృష్టకరమని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండు కూడా ఎంఐఎం పార్టీకి భయపడి కొన్ని వర్గాల కోసం తెలంగాణ ప్రజలను అవమానించారని నాయకులు తీవ్రంగా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్ పల్లపు రవి ఠాగూర్ రాజేష్ అప్పం మధు యాదవ్ మోతే స్వామి ఇటికాల స్వరూప మేక సుధాకర్ రెడ్డి ఠాగూర్ రాకేష్ మోడెం రాజు పత్తి జనార్దన్ రెడ్డి ఉడుగుల రవికుమార్ గర్రెపల్లి నిరుపా రాణి ఎండి రజియా రాపర్తి ప్రవీణ్ మాదాడి సమ్మిరెడ్డి ముకుందం సుధాకర్ అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్ ఉడుగుల మహేందర్ తాళ్లపల్లి తిరుపతి యాంసాని సమ్మయ్య కేశ స్వరూప కనమల లక్ష్మి కోండ్ల సులోచన మిల్ పూరి రాజు మోతే అర్జున్ వోల్లాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు,

## సమిష్టి కృషితో సైబరాబాద్ లో

# ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం







సైబరాబాద్ సీపీ అవినాష్ మోహంతి

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి సెప్టెంబరు 17** గణేష్ నవరాత్రుల చివరిరోజు నిమజ్జనం సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మోహంతి శంషాబాద్ జోన్ మాదాపూర్ జోన్ లోని గణేష్ నిమజ్జనాలకు సంబంధించిన చెరువులను సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు

సీపీ మహంతి శంషాబాద్ జోన్ లోని శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాముని చెరువు తొండుపల్లి చెరువు ను సందర్శించి డీసీపీ బి. రాజేష్ ఇతర అధికారులతో నిమజ్జన సరళిని పరిశీలించారు అనంతరం సీపీ మాదాపూర్ జోన్ లోని రాయ సముద్రం చెరువు (ఆర్‌సీ పురం పోలీస్ స్టేషన్ పరిధి) గంగారం చెరువు (చందా నగర్ పోలీస్ స్టేషన్ పరిధి)ను సందర్శించారు. అక్కడే ఉన్న డీసీపీ డాక్టర్ వినీత్ జీ ఐపీఎస్ డబ్ల్యూ అండ్ సీ ఎస్ డబ్ల్యూ డీసీపీ సృజనా కర్నం ఏడీ సీపీ మాదాపూర్ జయరాం మరియు ఇతరులకు పలు సూచనలు చేశారు.గణేష్ నిమజ్జనం విజయవంతంగా మరియు ప్రశాంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన పోలీసు సిబ్బంది వివిధ శాఖల అధికారులు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పౌరులు మరియు ఇతర సంబంధిత వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జన ప్రక్రియ ఎటువంటి అపశృతి లేకుండా సజావుగా కొనసాగుతోందని ఇది సైబరాబాద్ పోలీస్ విభాగం జిహెచ్ఎంసి టిఎస్ఎస్‌పిడిసిఎల్ ఆర్ అండ్ బి ట్రాన్స్ కో రవాణా నీటి పారుదల, అగ్నిమాపక, ఆరోగ్య శాఖలు మరియు ఇతర సంబంధిత విభాగాల సమిష్టి కృషి ఫలితమని ఆయన పేర్కొన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా సాగేందుకు పోలీసులు ఇతర సంబంధిత విభాగాలు కలిసి సమన్వయంతో చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన ప్రదేశాల్లో పిల్లలు మహిళలు వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే నిమజ్జన ప్రక్రియలో పాల్గొన్న ఉద్యోగులు అధికారులు వాలంటీర్లకు అనుకూల వాతావరణాన్ని కల్పించడానికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## ఇందిరా నగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్

# ఆధ్వర్యంలో గణనాధుని ఉత్సవాలు

– కొత్త గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

– ముఖ్య అతిథులుగా హాజరైన కొత్త చందర్ గౌడ్ కొత్త రవి గౌడ్ బింగి జంగయ్య యాదవ్





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 17:** బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల ఇందిరా నగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కొత్త గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో 11వ రోజు మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బోడుప్పల్ కార్పొరేషన్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,బింగి జంగయ్య యాదవ్,కో ఆప్షన్ సభ్యులు రంగ బ్రాహ్మణ్ గౌడ్ నాయకులు ప్రభాకర్ గౌడ్,కొత్త విక్రమ్ గౌడ్,కుర్రి శివశంకర్,కుర్రి మహేష్, బోడుప్పల్ బిజెపి నాయకులు గోనె శ్రీనివాస్, ఏర్పుల మహేష్,తదితరులు పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించి మహా అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు. అతిధులను ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ చెంగిచెర్ల గ్రామ పంచాయతీ ఏర్పాటు ఐనప్పటీ నుంచి దాదాపు 40 సంవత్సరాలనుండి వినాయకుని ప్రతిష్ఠించడం జరుగుతుందని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నదానం చేస్తున్న కొత్త గణేష్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు ఆ వినాయకుని కృపా కటాక్షం ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.

## హరిహర ప్రాజెక్ట్స్ గేటెడ్ కమ్యూనిటీ లలో పోటాపోటీగా లడ్డు వేలం



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 17:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ శ్రీ సాయి ఆనందమయి శ్రీ సాయి సౌఖ్య గేటెడ్ కమ్యూనిటీ లలో గణపతి శోభాయాత్ర, నిమర్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి లడ్డు వేలం పాటలో శ్రీ సాయి ఆనందమాయి గణేష్ లడ్డును డాక్టర్ ఆశా అశోక్ కుమార్ దంపతులు రూ.1 లక్షా 85 వేల రూపాయలకు శ్రీ సాయి సౌఖ్య గణేష్ లడ్డును బాపిరాజు దంపతులు రూ.1 లక్షా 80 వేలకు కైవసం చేసుకున్నారు. శ్రీ సాయి ఆనందమాయి గణేష్ లక్ష్మి హారం ను ప్రభు లింగం దంపతులు రూ. 85 వేలకు, శ్రీ సౌఖ్య గణేష్ లక్ష్మి హారం ను పవన్ దంపతులు రూ. 1 లక్షా 15 వేలకు కైవసం చేసుకున్నారు. అంతకు ముందు నిర్వహించిన వేలంలో సౌఖ్య స్వామి వారి పట్టు వస్త్రాలను వైద్య నాథ్ దంపతులు రూ. 61 వేలకు ఆనందమాయి స్వామి వారి పట్టు వస్త్రాలను సాంబశివ రావు దంపతులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, సెక్రటరీ లు చేతన భూపాల్ రెడ్డి కమ్యూనిటీ సభ్యులు సైదులు గౌడ్ జయరాం శ్రీనివాస్ శశి రాజు తిరుమలేష్ సంతోష్ కాలనీ పెద్దలు యువత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పది ఏండ్ల తర్వాత జమ్మూ కాశ్మీర్ లో నేడు తొలి విడత పోలింగ్..

తొలి విడత పోలింగ్ కు సర్వం సిద్ధం



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 17:** జమ్మూ కాశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు రాజకీయాలు ఊపందుకున్నాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇదే కావడం ఉత్కంఠ రేపుతోంది. గతంలో 2014లో ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరిగా యి. ప్రస్తుతం జమ్మూ, కాశ్మీర్ పూర్తి రాష్ట్ర హోదా పొందిన తర్వాత ఎన్నికలు జరుగుతుండటం తో ఆసక్తి రేపుతోంది. 2024 జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ అత్యంత ఉత్కంఠగా సాగనుంది. 2019లో ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర హోదా రద్దు తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు ఇది. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో 7 జిల్లాల్లోని 24 అసెంబ్లీ స్థానాలకు రేపు సెప్టెంబర్ 18న పోలింగ్ జరగనుంది. ందులో 23.27 లక్షల మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నా మొదటి దశలో ఉన్న 24 సీట్లలో 8 సీట్లు జమ్మూ డివిజన్ లో, 16 సీట్లు కాశ్మీర్ వ్యాలీలో ఉన్నాయి. గరిష్టంగా 7 సీట్లు అనంత్ నాగ్ జిల్లాలో, పుల్వామాలో 4, కుల్గామ్‌లో 3, కిష్త్వార్, దోడా, షోపియాన్, రాంబన్ జిల్లాల్లో రెండేసి నియోజక వర్గాల్లో పోలింగ్‌కు ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దోడా, రాంబన్, కిష్త్వార్ జిల్లాలు జమ్మూ డివిజన్‌లో ఉండగా, అనంతనాగ్, పుల్వామా, కుల్గాం, షోపి యాన్ కాశ్మీర్ డివిజన్‌లో ఉన్నాయి.తొలి దశలో 219 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో 9 మంది మహిళలు, 92 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. పుల్వామాలోని పాంపోర్ సీటులో అత్యధికంగా 14 మంది అభ్యర్థులు ఉన్నా రు. అదే సమయంలో అనంత్ నాగ్ లోని బిజ్‌బె హరా స్థానంలో కేవలం ముగ్గురు అభ్యర్థుల మధ్య ఎన్నికల పోరు నెలకొంది...

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు..

అనధికారిక నిర్మాణాలను కూల్చివేయడానికి ఇలాంటి అనుమతులేవీ అవసరం లేదని స్పష్టం



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 17:** బుల్డోజర్ జస్టిస్ పేరుతో నేర కార్యకలాపాలకు పాల్పడినట్లు అనుమానిస్తున్న వారి ఇళ్లు, నిర్మాణాలను కూల్చివేయడంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పునిచ్చింది. కోర్టు అనుమతి తీసుకున్న తరువాతే కూల్చివేతలు చేపట్టాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కూల్చివేతలపై అక్టోబర్ 1వ తేదీ వరకు స్టే విధించింది. ఇదే సమయంలో అనధికారిక నిర్మాణాలను కూల్చివేయడానికి ఇలాంటి అనుమతులేవీ అవసరం లేదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. అక్టోబర్ 1వ తేదీ వరకు తమ ఆదేశాలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. 'తదుపరి తేదీ వరకు కోర్టు అనుమతి తీసుకోకుండా కూల్చివేతలు చేపట్టకూడదు. అయితే, ప్రభుత్వ స్థలాలు, ఫుట్‌పాత్‌లు, రైల్వే లైన్‌లు, బహిరంగ ప్రదేశాల్లో అనధికారిక నిర్మాణాలకు ఈ ఆర్డర్ వర్తించదు.' అని కోర్టు స్పష్టం చేసింది. చట్టపరమైన, శిక్షార్హమైన చర్యల్లో నేరారోపణలు ఎదుర్కొంటున్న నిందితుల ఇళ్లను, దుకాణాలను బుల్డోజింగ్ చేయకుండా నిరోధించాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. మునుపటి విచారణలో అత్యున్నత న్యాయస్థానం ఈ బుల్డోజర్ జస్టిస్‌ను తీవ్రంగా తప్పుపట్టింది. దేశ వ్యాప్తంగా కూల్చివేతలపై మార్గదర్శకాలు అవసరం అని పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పును సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కూల్చివేతలు చట్టవిరుద్ధమని.. ఒక సామాజికవర్గాన్నే లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేపడుతున్నారనే వాదన పూర్తిగా అవాస్తవం అన్నారు. ఈ వాదనలు కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. ఇప్పటి వరకు కూల్చిన వాటిలో ఏది అసంబద్ధంగా కూల్చివేశారో ఒక ఉదాహరణ ఇవ్వాలని, అసలు కారణాన్ని తాము వెల్లడిస్తామని మెహతా అన్నారు. చట్టవిరుద్ధమైన నిర్మాణాలకు నోటీసులు ఇచ్చిన తరువాతే కూల్చివేతలు జరుగుతున్నాయని సొలిసిటర్ జనరల్ స్పష్టం చేవారు. మరోవైపు పిటిషనర్ల తరఫు న్యాయవాదులు సీయూ సింగ్, ఎంఆర్ శంషాద్.. ఎస్‌జీ వాదనలను ఖండించారు. అక్రమ కూల్చివేతలు కొనసాగుతున్నాయని, సమస్య తీవ్రంగా ఉందని కోర్టుకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను అక్టోబర్ 1వ తేదీకి వాయిదా వేసింది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com